
రహ్మత్‌నగర్ చౌరస్తా గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో అన్నదానం చేస్తున్న మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌యాదవ్


బోరబండ బస్టాపు వద్ద వినాయకరావు నగర్‌లో పూజలు చేస్తున్న మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు హబీబా సుల్తానా, నిర్వాహకులు


ఫిలింనగర్‌లో వినాయకుడిని దర్శించుకున్న 18 బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మామిడి నర్సింగరావు


ఎల్లారెడ్డిగూడ ఆర్‌బీఐ క్వార్టర్స్ వద్ద పూజలు చేస్తున్న దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కుమార్తె మాగంటి దిశిర

పార్వతీ తనయుడికి ప్రత్యేక పూజలు


ఎల్లారెడ్డిగూడ గంగాధర భక్త సమాజం ఆధ్వర్యంలో పూజాధికాలు నిర్వహించిన పోలీసులతో నిర్వాహకులు శంకర్‌రావు, గొంటి శ్రీనివాస్‌యాదవ్, గోలి మల్లారెడ్డి

వినాయక నవరాత్రి వేడుకలు కనుల పండువగా జరుగుతున్నాయి. నిమజ్జనం దగ్గర పడుతుండడంతో మండపాల వద్ద భక్తుల సందడి పెరిగింది. జోరుగా అన్నదానాలు చేస్తున్నారు. గురువారం కొన్ని విగ్రహాల నిమజ్జనానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. బంజారాహిల్స్ బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి ఆవరణలోని విజయ గణపతి ఆలయంలో స్వామి వారిని వెన్నతో అలంకరించారు. దైవసన్నిధానంలో స్వామి వారికి ప్రత్యేక అలంకరణ గావించి పూజాధికాలు నిర్వహించారు.

బంజారాహిల్స్/వెంగళరావునగర్/ఎర్రగడ్డ/బోరబండ, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి)


వెన్న అలంకరణలో విజయ గణపతి


వెంగళరావునగర్‌లో గణపతి చందా ఇస్తున్న కార్పొరేటర్ దేదీప్యవిజయ్ దంపతులు


షేక్‌పేట మారుతీనగర్‌లో జై శివాజీ యూత్ అసోసియేషన్ గణనాథుడిని దర్శించుకున్న బీఆర్‌ఎస్ నాయకుడు మాగంటి వజ్రనాథ్


ఫిలింనగర్‌లో అన్నదానం చేస్తున్న కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్

బల్కంపేట ఎల్లమ్మకు వెండి గజహారతి దీపం బహూకరణ


వెండి గజహారతి దీపాన్ని ఈవో శేఖర్, సూపరింటెండెంట్ హైమావతికి అందజేస్తున్న హన్మంతరావు కుటుంబసభ్యులు

అమీర్‌పేట, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ చిలకలగూడకు చెందిన నాగులూరి హన్మంతరావు బల్కంపేట ఎల్లమ్మకు వెండి గజహారతి దీపాన్ని బహూకరించారు. దీనిని ఆలయ ఈవో శేఖర్, సూపరింటెండెంట్ హైమావతికి మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా హన్మంతరావు మాట్లాడుతూ తమ ఇంటి ఇలవేల్పు బల్కంపేట ఎల్లమ్మ తల్లి అని, ప్రతీ సంవత్సరం అమ్మవారికి బోనం సమర్పించి మొక్కు చెల్లించుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా హన్మంతరావు కుటుంబ సభ్యులు జశ్వంత్‌రావు, అభిషేక్, మోత్కుపల్లి కార్తీక్‌కు ఆలయ అర్చకులు శేష వస్త్రాలు బహూకరించి ఆశీర్వచనాలు ఇచ్చి తీర్థ ప్రసాదాలు అందజేశారు.


హేమవతినగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చిన బాలికలతో గూడూరు ఫౌండేషన్ సభ్యులు గూడూరి విజయలక్ష్మి, కేహెచ్‌ఎస్ శర్మ, శోభారాణి, నాయకురాలు


శాలివాహన నగర్‌లో పూజలు చేసిన కాంగ్రెస్ నాయకురాలు కంజర్ల విజయలక్ష్మి


కళ్యాణ్ నగర్ వెంచర్ శ్రీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో కూచిపూడి నృత్యం చేస్తున్న మహిళలు

బల్కంపేట ఎల్లమ్మకు రేగు, వెలగ పండ్లతో అలంకారం

అమీర్‌పేట, సెప్టెంబర్ 3 (ఆంధ్రజ్యోతి): వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని బుధవారం బల్కంపేట ఎల్లమ్మను రేగు, వెలగ పండ్లు, వివిధ రకాల పూలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అమ్మవారిని దర్శించుకునేందు భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి.


రేగు, వెలగ పండ్లతో అలంకృతురాలైన బల్కంపేట ఎల్లమ్మ

అవయవ దానం.. పలువురికి ప్రాణదానం

నిమ్స్, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఆటో నుంచి కిందపడిన మహిళ బ్రెయిన్ డెడ్ అయింది. కుటుంబసభ్యులు అవయవదానం చేశారు. వివరాల్లోకి వెళ్తే.. నల్గొండ జిల్లా నకిరేకల్ మండలం నోముల గ్రామానికి చెందిన మచ్చర్ల పున్నమ్మ(47) గత నెల 26వ తేదీ సాయంత్రం ఆటో నుంచి కిందపడిపోయింది. ఈ సంఘటనలో ఆమె తలకు తీవ్రగాయం కావడంతో కుటుంబసభ్యులు వెంటనే స్థానిక ఆస్పత్రిలో చేర్పించారు. సెప్టెంబరు 2న పున్నమ్మ బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు ప్రకటించారు. దీంతో జీవన్ దాన్ వైద్యులు పున్నమ్మ కుటుంబసభ్యులకు అవయవదానంపై అవగాహన కల్పించారు. భర్త వెంకన్న అంగీకరించడంతో ఆమె శరీరం నుంచి 2 కిడ్నీలు, 2 కార్నియాస్, లివర్, లంగ్, హార్ట్ సేకరించి కొందరికి ప్రాణదానం చేశారు. ఈఏడాదిలో ఇప్పటి వరకు 136 మంది అవయవాలను సేకరించామని జీవన్‌దాన్ ప్రోగ్రామ్ నోడల్ అధికారి ప్రొఫెసర్ శ్రీభూషణ్‌రాజు తెలిపారు.


పున్నమ్మ(ఫైల్)


వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో డాక్టర్ రవీందర్‌గౌడ్

నేత్రదానానికి ముందుకు రావాలి

అమీర్‌పేట, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): నేత్రదానానికి ప్రతీ ఒక్కరు ముందుకు రావాలని, అప్పుడే దేశంలో అంధత్వాన్ని రూపుమాపవచ్చని బల్కంపేటలోని శంకర్ నేత్రాలయ ట్రస్టు డైరెక్టర్ రవీందర్‌గౌడ్ అన్నారు. 40వ నేత్రదాన పక్షోత్సవాలను పురస్కరించుకుని శంకర్ నేత్రాలయం ట్రస్టు ఆధ్వర్యంలో హోలీ క్రాస్ హైస్కూల్ విద్యార్థులకు 'నేత్రదానం విశిష్టత' అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బుధవారం బహుమతులను ప్రదానం చేశారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ దీప్తినాయుడు, లింగంపల్లి నర్సింగరావు, కమల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను సన్మార్గంలో నడిపించాలి

ఎర్రగడ్డ, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులను చిన్న వయసు నుంచే సన్మార్గంలో నడిపించేందుకు టీచర్లు కృషి చేయాలని లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ లయన్ ఎన్.మనోహర్‌రెడ్డి అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఎర్రగడ్డ జీటీఎస్ కాలనీలోని ట్రాన్స్‌కో కార్యాలయంలో టీచర్స్ ట్రైనింగ్ వర్క్‌షాప్ నిర్వహించారు. దీనిని ఆయన ప్రారంభించారు. లయన్స్ క్లబ్ దిల్‌సుఖ్‌నగర్ శాఖ అధ్యక్షుడు ఎం.రాజశేఖర్ మాట్లాడుతూ శిక్షణ పొందిన ప్రభుత్వ, ప్రైవేట్ టీచర్లు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ లక్ష్మీమూర్తి, ఎస్.పవన్ కుమార్, మనోజ్, చంద్రమోహన్, రవి, నాగేష్, పల్లి హరికృష్ణ పాల్గొన్నారు.

హాష్ ఆయిల్ పట్టివేత

- ముగ్గురు నిందితుల అరెస్టు

బోరబండ, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): నిబంధనలకు విరుద్ధంగా హాష్ ఆయిల్ కలిగి ఉన్న ముగ్గురు నిందితులను బోరబండ పోలీసులు అరెస్టు చేశారు. ఎస్‌ఐ కాశయ్య తెలిపిన వివరాల ప్రకారం.. ఏజీ కాలనీ వద్ద ముగ్గురు యువకులు హాష్ ఆయిల్‌తో తిరుగుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు మంగళవారం రాత్రి 11.45 గంటలకు దాడులు నిర్వహించారు. బోరబండ రాజ్‌నగర్‌కు చెందిన వంగా హేమంత్‌గౌడ్, సతీష్, కార్తీక్‌ను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 4 గ్రాముల హాష్‌ఆయిల్ ఉన్న 55 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

సివరేజీ ఓవర్‌ఫ్లో కావద్దు

- మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారానికి ఎండీ ఆదేశాలు

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్‌లోని వివిధ ప్రాంతాల్లో సివరేజీ ఓవర్‌ఫ్లో కాకుండా చర్యలు తీసుకోవాలని వాటర్‌బోర్డు ఎండీ అశోక్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. జూబ్లీహిల్స్‌లోని వెంకటగిరి, కృష్ణానగర్, శ్రీనగర్ కాలనీలోని పలు సమస్యాత్మక ప్రాంతాలను బుధవారం ఆయన పరిశీలించారు. వెంకటగిరి ప్రాంతంలో డీసిల్టింగ్ పనులను పరిశీలించారు. శాశ్వత పరిష్కారంగా మ్యాన్‌హోళ్లను రోడ్డుకు సమాంతరంగా పునర్నిర్మాణం చేయాలని అధికారులకు సూచించారు. జీహెచ్ఎంసీకి సంబంధించిన వాననీటి కాల్వల్లో సివరేజీ నీరు చేరకుండా ప్రత్యేక సివరేజీ పైప్‌లైన్ల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. అలాగే, జీహెచ్ఎంసీ వాననీటి కాల్వల్లో డీ-సిల్టింగ్ పనులు చేపడితే ఈ సమస్య కొంతమేరకు తీరుతుందని.. ఆ పనులు వెంటనే చేపట్టాలని స్థానిక జీహెచ్ఎంసీ డీసీకి సూచించారు.

శాశ్వత పరిష్కారానికి ఆదేశాలు

కృష్ణానగర్ కాలనీ ఏ, బీ బ్లాక్, లేబర్ అడ్డా ప్రాంతాలు, రహదారులలో మురుగుపారే ప్రాంతాల్లో పర్యటించి శాశ్వత పరిష్కారం కోసం ప్రతిపాదనలను రూపొందించి, తాత్కాలికంగా సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఎండీ సూచించారు. అక్కడ నిరుపయోగంగా ఉన్న చేతిపంపును గుర్తించి దాన్ని స్పెషల్ డ్రైవ్‌లో ఇంజెక్షన్ బోర్‌వెల్‌గా మార్చాలని ఆదేశించారు.

తాగునీరు కలుషితం కావద్దు

రహదారులపై ఉన్న తాగునీటి వాల్వ్ చాంబర్లు కొన్ని ప్రాంతాల్లో ధ్వంసమయ్యాయని తనిఖీలో ఎండీ గుర్తించారు. చాంబర్లలో నీరు చేరితే కలుషిత నీరు సరఫరా అయ్యే అవకాశం ఉన్నందున, అలాంటి తాగునీటి వాల్వ్ చాంబర్లు గుర్తించి వెంటనే రోడ్డుకు సమాంతరంగా నిర్మించాలని ఏఎంఎస్ ఏజెన్సీని ఆదేశించారు. కార్యక్రమంలో సీజీఎం ప్రభు, జీఎం ఇతర అధికారులు పాల్గొన్నారు.

తాగునీరు వృథా.. ఇద్దరికి జరిమానా

హైదరాబాద్‌సిటీ, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): వాటర్‌బోర్డు సరఫరా చేసే తాగునీటిని ఇతర అవసరాలకు వినియోగించిన ఇద్దరికి అధికారులు జరిమానా విధించారు. ఒకరికి రూ.5 వేలు, మరొకరికి వెయ్యి జరిమానా విధించారు. వాటర్‌బోర్డు ఎండీ అశోక్‌రెడ్డి బంజారాహిల్స్ ప్రధాన రహదారిపై వెళ్తుండగా, రోడ్డు నెంబర్.12లో నీరు లీకేజీ అయినట్టు గుర్తించారు. స్థానిక మేనేజర్‌ను లీకేజీకి కారణాలు ఆరా తీయమని ఆదేశించారు. స్థానిక మేనేజర్ వెళ్లి పరిశీలించగా.. ఒక వ్యక్తి వాటర్‌బోర్డు సరఫరా చేసే నీటితో కారు, బైక్ కడిగాడు. ఇదే విషయం ఎండీకి చెప్పారు. దీంతో ఎండీ అతడికి నోటీసు ఇచ్చి, జరిమానా వేయాలని మేనేజర్‌ను ఆదేశించారు. ఎండీ ఆదేశాల మేరకు ఆ వ్యక్తికి రూ.వెయ్యి జరిమానా విధించారు. అలాగే, ఆ ప్రాంతంలోనే మరో వ్యక్తి తాగునీటి సంపు నిండి ఓవర్ ఫ్లో అయి దాదాపు ఒక కిలోమీటరు వరకు తాగునీరు రహదారిపై ప్రవహించింది. నిర్లక్ష్యంతో నీటిని వృథా చేసినందుకు ఈ వ్యక్తికి రూ.5వేలు జరిమానా విధించారు. వాటర్‌బోర్డు సరఫరా చేసే తాగునీరు ఇలా ఇతర అవసరాలకు వినియోగించ వద్దని, ఎవరైనా ఇలాంటి పనులు చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని ఎండీ హెచ్చరించారు.


బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్‌కు వినతిపత్రం ఇస్తున్న చంద్రశేఖర్‌గౌడ్

బీసీ ఉద్యోగులకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

పంజాగుట్ట, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు స్థానికసంస్థల్లో రిజర్వేషన్ కల్పించిన విధంగానే బీసీ ఉద్యోగులకు పదోన్నతులు, ఉద్యోగ నియామకాల్లోనూ 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని తెలంగాణ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.చంద్రశేఖర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ రమ కోరారు. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఖైరతాబాద్‌లోని తెలంగాణ వెనకబడిన తరగతుల కమిషన్ కార్యాలయంలో కమిషన్ చైర్మన్ జి.నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, రంగు బాలలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ ఉద్యోగులకు గుదిబండగా మారిన క్రీమీలేయర్ ను రద్దు చేయాలన్నారు. ప్రతీ హెచ్ఓడీ కార్యాలయంలో బీసీ సెల్ ఏర్పాటు చేయాలని, బీసీ ఉద్యోగులకు పూలే అవార్డులు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ వి.శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఆర్.కోటాజీ, కార్యదర్శులు జగన్‌మోహన్, హరీష్ వర్మ, యాదయ్య పాల్గొన్నారు.

స్వదేశీ పరిజ్ఞానంతో మైట్రల్ క్లిప్

- తొలిసారి రోగికి అమర్చిన గ్లెనిగల్ ఆస్పత్రి వైద్యులు

ఖైరతాబాద్, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): అమెరికాలో మాత్రమే అందుబాటులో ఉన్న గుండెకు సంబంధించిన మైట్రల్ క్లిప్ పరికరాన్ని స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసి గ్లెనిగల్ ఆస్పత్రిలో మొదటిసారి రోగికి అమర్చారు వైద్యులు. బుధవారం లకిడీకపూల్‌లో ఆస్పత్రిలో జరిగిన విలేరుల సమావేశంలో సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సాయి సుధాకర్ చికిత్స విధానాన్ని తెలియజేశారు. రెండేళ్లుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న విశ్రాంత ఉద్యోగికి మైట్రల్ క్లిప్‌ను అమర్చామని, రోగి రెండు రోజుల్లో కోలుకున్నాడని తెలిపారు.

ఫిర్యాదుల పరిష్కారంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ టీజీఎస్పీడీసీఎల్ యాప్‌లో పలు సేవలు అందుబాటులోకి తీసుకొచ్చింది. యాప్‌లో వస్తున్న ఫిర్యాదులను పరిష్కరించడంలో కొంతమంది అధికారులు నిర్లక్ష్యం వీడటం లేదు. మోతీనగర్ సెక్షన్ కల్యాణ్‌నగర్‌కు చెందిన ఓ వినియోగదారుడు విద్యుత్‌మీటర్ సరిగా పనిచేయడం లేదని డిస్కం యాప్‌లో రెండు నెలల క్రితం ఫిర్యాదు చేశాడు. మీటర్ తనిఖీకి సంబంధించిన చార్జీలు చెల్లించినా మీటర్ పరిశీలించేందుకు సిబ్బంది రాలేదు. ఫిర్యాదులను పరిష్కరించకుండానే కొంతమంది సిబ్బంది సమస్య పరిష్కరించినట్లు రికార్డులో చూపుతున్నారు. విద్యుత్‌మీటర్ల పనితీరు సరిగా లేకపోవడంతో అధిక బిల్లులు వస్తున్నాయని వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యాప్‌లో వచ్చే ఫిర్యాదుల పరిష్కారించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కొరుతున్నారు.

10న 'సాహితీ మూర్తుల సాహిత్య సమాలోచన'పై జాతీయ సదస్సు

ఖైరతాబాద్, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి, ఐఐఎంసీ, తెలుగు భాషా చైతన్య సమితి సంస్థల ఆధ్వర్యంలో దాశరథి కృష్ణమాచార్య, కాళోజీ నారాయణరావు, సి. నారాయణ రెడ్డి, దాశరథి రంగాచార్య జయంతులను పురస్కరించుకొని ఈ నెల 10న 'సాహితీ మూర్తుల సాహిత్య సమాలోచన' అనే అంశం పై ఒకరోజు జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు ఐఐఎంసీ ప్రిన్సిపాల్ కూర రఘువీర్ తెలిపారు. సదస్సులో నలుగురు సాహితీవేత్తలపై పత్ర సమర్పణ చేయాలనుకున్న వారు ఈనెల 6వ తేదీ లోపు పరిశోధనా పద్ధతులను ఉపయగించి రాసిన పత్ర సమర్పణ అంశాన్ని యునికోడ్ వర్డ్ ఫైల్/అను7లో టైప్ చేసి, రిజిస్ట్రేషన్ రుసుము రూ. 500 చెల్లించి Teluguseminar@iimchydac.inకు పంపించాలని కోరారు. ఉత్తమ పత్ర సమర్పణలకు నగదు ప్రోత్సాహకాలు అందజేస్తామని తెలిపారు. వివరాలకు 9885521904, 7382183258లో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.


మధురానగర్ డి-బ్లాక్‌లో స్థానికులను అడిగి సమస్యలు తెలుసుకుంటున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విష్ణువర్థన్‌రెడ్డి

ఉప ఎన్నికలో బీఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించాలి

వెంగళరావునగర్, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పార్టీ ఉప ఎన్నిక ఇన్‌చార్జి, ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అన్నారు. బుధవారం జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే పి.విష్ణువర్ధన్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ దేదీప్య తో కలిసి ఆయన మధురానగర్ డి-బ్లాక్‌లో పర్యటించారు. కాలనీవాసి రమణ ఇంట్లో స్థానికులతో సమావేశమయ్యారు. స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

హెచ్‌ఎండీఏ ఏడీ అప్పయ్యకు డాక్టరేట్

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): హెచ్ఎండీఏలోని అర్బన్ ఫారెస్ట్ విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ అప్పయ్య వృక్షశాస్త్రంలో చేసిన పరిశోధనలకు అనంతపురంలోని భారతీయ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసినట్లు వీసీ ప్రొఫెసర్ నాగజ్యోతి తెలిపారు. కాగా, అప్పయ్య తన పరిశోధనలలో భాగంగా ఆరు వృక్షజాతులను రాష్ట్రం నుంచి మొదటిసారిగా వెలుగులోకి తీసుకొచ్చి ఫ్లోరా ఆఫ్ తెలంగాణను సుసంపన్నం చేశారు.


అప్పయ్య

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

అమీర్‌పేట, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): నగరంలో కాలుష్యాన్ని నివారించి, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలని అమీర్‌పేట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి పిలుపునిచ్చారు. బుధవారం డివిజన్‌లోని గురుమూర్తి నగర్ వినాయక ఆలయంలో మాజీ చైర్మన్ శ్రీనివాస్, మాజీ పాలక మండలి సభ్యుడు విఠలయ్యతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా శేషుకుమారి మాట్లాడుతూ విచ్చల విడిగా చెట్లను నరికి వేయడం వల్ల వాతావరణ సమతుల్యం దెబ్బతిని గతంలో ఎన్నోసార్లు తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొని భూగర్భజలాలు అడుగంటిన విషయాన్ని గుర్తు చేశారు.

'ఎఫ్‌టీఎల్ పేరుతో ఇళ్లను కూల్చడం తగదు'

పంజాగుట్ట, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): పదవి విరమణ పొందిన తర్వాత వచ్చిన సొమ్ముతో భూమిని కొనుగోలు చేసి అన్ని అనుమతులు పొంది నిర్మించుకుంటున్న ఇళ్లను ఎఫ్‌టీఎల్ పేరుతో కూల్చివేయడం తగదని, తమకు ప్రభుత్వమే న్యాయం చేయాలని గుట్టలబేగంపేటలోని స్మాల్ ఇండస్ట్రీస్ ఎక్స్‌టెన్షన్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్(ఎస్‌ఐఈటీ) ఎంప్లాయీస్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ మారుతిహిల్స్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, ప్లాట్ల యజమానులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ సదానందం, ఓరుగంటి రాజేంద్రప్రసాద్, నాగేందర్ కుమార్, ప్రభాకర్ తదితరులు మాట్లాడారు. 236 ప్లాట్లలో సుమారు 70 ప్లాట్లు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయని చెప్పి హైడ్రా కూల్చివేతలను ప్రారంభించిందని, తాము న్యాయస్థానంలో కేసు ఉందని మాట్లాడడానికి వెళ్తే అక్రమంగా అరెస్టు చేసి రోజంతా పోలీస్‌స్టేషన్‌లో కూర్చోబెట్టారని అవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో బాధితులు డాక్టర్ సాంబశివరావు, కృష్ణమూర్తి, జయశ్రీ, నవీన్, పలువురు బాధితులు పాల్గొన్నారు.

భవనం పై నుంచి పడి పెయింటర్ మృతి

అమీర్‌పేట, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): భవనానికి రంగులు వేస్తుండగా ప్రమాదవశాత్తు తాడు తెగిపోవడంతో కిందపడిన పెయింటర్ మృతిచెందాడు. ఎస్ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బీజేజేఆర్ నగర్-2లో ఈ సంఘటన జరిగింది. ఎస్ఐ రాజురాథోడ్ తెలిపిన వివరాల ప్రకారం.. చింతల్‌కు చెందిన దుర్గారావు(33) పెయింటర్. రోజువారీ పనిలో భాగంగా మంగళవారం ఉదయం బీజేజేఆర్ నగర్‌లోని ఓ ఇంటికి రంగులు వేసేందుకు వెళ్లాడు. తాడు సహాయంతో నిచ్చెనపై కూర్చొని భవనం మూడో అంతస్తులో రంగు వేస్తున్నాడు. భవనంపైన ఉన్న వ్యక్తి తాడును కిందకు వదులుతున్న క్రమంలో ఒక్కసారిగా తెగిపోయింది. దీంతో కిందపడిన దుర్గారావును ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం ఉదయం 9-30 గంటలకు మృతిచెందాడు. మృతుడి భార్య సునీత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు.

గణేశ్ నిమజ్జనంలో యువకుల వీరంగం

- ఎస్‌బీ హెడ్ కానిస్టేబుల్‌పై దాడి

బోరబండ, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): గణేశ్ నిమజ్జనం ఊరేగింపులో కొంతమంది యువకులు వీరంగం సృష్టించారు. ఊరేగింపును కొనసాగించమని చెప్పిన ఎస్ఆర్‌నగర్ ఎస్‌బీ హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణపై దాడిచేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎర్రగడ్డలో బుధవారం రాత్రి వినాయక నిమజ్జన ఊరేగింపు కొనసాగుతోంది. ఊరేగింపును ముందుకు కొనసాగించమని మఫ్టీలో ఉన్న ఎస్బీ హెడ్ కానిస్టేబుల్ చెప్పగా కొంతమంది యువకులు అతడిపై దాడిచేశారు. బోరబండ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అన్నదానం



తార్నాకలోని లేబర్ అడ్డా వద్ద బుధవారం బీజేపీ జిల్లా కార్యదర్శి మల్లికంటి వీరన్న ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జీహెచ్ఎంసీ మాజీ మేయర్ బండ కార్తీకారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అనిత, అనూష, తార్నాక డివిజన్ అధ్యక్షుడు బండారి ఉపేందర్ యాదవ్, కొన్నె సంపత్, రెంటల్ రాజేష్, కిరణ్ గౌడ్, రాజనర్సింహా, మణికంఠ తదితరులు పాల్గొన్నారు. - తార్నాక, ఆంధ్రజ్యోతి



డీవీ కాలనీలో డీవీ కాలనీ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద అన్నప్రసాద వితరణ చేసిన ఉత్సవ సమితి సభ్యులు గౌరవ్ దాగా, రితేష్ గోయల్, రిషబ్ జైన్, నితేష్ బోలే, అంకిత్ అగర్వాల్, కౌషల్ జైన్, మిథున్ జైన్, నికిల్ గాంధీ తదితరులు - రాంగోపాల్‌పేట్, ఆంధ్రజ్యోతి



తార్నాకలోని చింతల్‌బస్తీలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద బుధవారం కేపాల్ బోన్ సెట్టింగ్ సెంటర్ డాక్టర్ దిలీప్‌రెడ్డి, రఘురాం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో యంగ్‌స్టార్ యూత్ అసోసియేషన్ సభ్యులు టి.లక్ష్మణ్, ఎం.చిన్న, టి.టి లక్ష్మణ్, మనోహర్, టి.శాంతి కుమార్, నవీన్, యగ్నేశ్ తదితరులు పాల్గొన్నారు. - తార్నాక, ఆంధ్రజ్యోతి



ఘనంగా గణేష్ శోభాయాత్ర

ఎస్సీ, ఎస్టీ మైనార్టీ వెల్ఫేర్‌శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో మినిస్టర్ క్వార్టర్‌లో జరిగిన గణేష్ శోభయాత్రలో పాల్గొన్న సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర టీపీసీసీ కార్యదర్శి దాడిగా సందీప్‌రాజ్, కేకేసి డీసీసీ జిల్లా చైర్మన్ గంటరాజు సాగర్, సికింద్రాబాద్ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనంత కృష్ణారావు, జిల్లా ఎస్సీ సెల్ జాయింట్ కన్వీనర్ భూపతి హరి, అడ్డగుట్ట డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాయి చందర్, యువజన నాయకులు నవీన్‌లు పాల్గొన్నారు. - అడ్డగుట్ట, ఆంధ్రజ్యోతి

తిరుమలగిరిలో ఫ్లాగ్‌మార్చ్

తిరుమలగిరి సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): గణేష్ మండపాల వద్ద అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే ఆయా పోలీస్‌స్టేషన్లకు సమాచారం అందించాలని తిరుమలగిరి డివిజన్ ఏసీపీ రమేష్, ఇన్‌స్పెక్టర్ నాగరాజులు అన్నారు. సుమారు 200 మంది సిబ్బందితో తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో గాంధీ నగర్, శాస్త్రీ నగర్, తిరుమలగిరి విలేజ్, శ్రీనగర్ కాలనీ, లాల్‌బజార్‌లలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఆయా మండపాల వద్ద నిర్వాహకులతో మాట్లాడి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తమ సిబ్బంది ఎప్పటికప్పుడు మండపాల వద్ద నిఘా ఉంటున్నారని తెలిపారు.



ఫ్లాగ్ మార్చ్ చేస్తున్న ఏసీపీ రమేష్, ఇన్‌స్పెక్టర్ నాగరాజు

ప్రశాంతంగా నిమజ్జనాలు

● ఇన్‌స్పెక్టర్ తిరుపతి రాజు



బోయినపల్లి, సెప్టెంబర్ 3 (ఆంధ్రజ్యోతి) : బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా పోలీస్ శాఖ పటిష్ఠ భద్రత చర్యలు చేపట్టిందని బోయినపల్లి ఇన్‌స్పెక్టర్ తిరుపతి రాజు తెలిపారు. అలాగే విగ్రహాల నిమజ్జనం జరిపే ప్రదేశాలు కూడా వివిధ శాఖలతో అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. బుధవారం వరకు సుమారు 118 విగ్రహాల నిమజ్జనం ప్రశాంతంగా ముగిసినట్లు తెలిపారు. గుర్తించిన ప్రదేశాల్లోనే విగ్రహాలను నిమజ్జనం చేసి పోలీస్ శాఖకు సహకరించాలన్నారు. బందోబస్తులో భాగంగా అత్యాధునిక సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలను ఉపయోగిస్తున్నామని తెలిపారు. నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా ముగిసేందుకు ఉత్సవ కమిటీల నిర్వాహకులు, పీస్ కమిటీలు సంయుక్తంగా కృషి చేయాలన్నారు.



బొల్లారంలో పంచముఖి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే శ్రీగణేష్. తదితరులు



బోయినపల్లి శ్రీ వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతికి పూజలు నిర్వహించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, కార్పొరేటర్ తదితరులు



కంటోన్మెంట్ 3, 6వ వార్డుల్లోని మండపాలను సందర్శించి, పూజలు నిర్వహించిన కంటోన్మెంట్ పాలకమండలి మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్



కంసారి బజార్‌లో గణపతి నిమజ్జనంలో పాల్గొన్న కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, పాండు యాదవ్ తదితరులు

దండాలయ్యా.. ఉండ్రాళ్లయ్యా

● లంబోదరుడికి భక్తిశ్రద్ధలతో పూజలు ● అనేక చోట్ల అన్నదానాలు
● ఉత్సాహభరితంగా నిమజ్జనోత్సవాలు

బౌద్ధనగర్, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): బౌద్ధనగర్, సీతాఫల్‌మండి డివిజన్లో వినాయక వేడుకలు ఎనిమిదోవ రోజు ఘనంగా జరుగుతున్నాయి. పలు మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. వారాసిగూడ పోచమ్మ ఆలయ వీధిలో మహిళలు దీపాలను వెలిగించారు. మైలార్‌గడ్డ ఆట్ నంబర్ గల్లీలో శ్రీవినాయక యూత్ కల్చరల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ వినాయకుడు భక్తులను ఆకర్షిస్తున్నాడు. రాంనగర్ బాలాజీ నగర్‌లో యువ వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండపంలో స్థానిక నాయకులు గోపాల్‌గౌడ్, ఆంజనేయులు పూజలు చేశారు.

అన్నదానంలో ఐస్‌క్రీమ్..

సీతాఫల్‌మండి టీఆర్‌టీ కాలనీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం అన్నదానంతో పాటు ఐస్‌క్రీమ్ పెట్టడంతో భక్తులు ఐస్‌క్రీమ్ తినటానికి ఎగబడ్డారు.

చిలకలగూడలో..

వినాయక నవరాత్రులు పురస్కరించుకుని మెట్టుగూడ డివిజన్ గణనాథుల మండపాలు సామూహిక కుంకుమార్చనలు, అన్నదానాలు, ప్రత్యేక పూజలతో ఆధ్యాత్మిక శోభతో కళకళలాడుతున్నాయి. మెట్టుగూడలో సామాజికవేత్త ర్యాల రాజేందర్ యాదవ్, చిలకలగూడ మునిసిపల్ మైదానంలో ఆకీషా ఫౌండేషన్ అధ్యక్షుడు బీజేపీ సీనియర్ నాయకుడు బండపల్లి సతీష్ ఏర్పాటు చేసిన మండపాల్లో బుధవారం అన్నదానం, సామూహిక కుంకుమార్చన భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.



చిలకలగూడ మున్సిపల్ మైదానంలో బీజేపీ సీనియర్ నాయకుడు బండపల్లి సతీష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచంద్రరావు



రాంగోపాల్‌పేట్ డివిజన్ పరిధిలోని ధన్‌బజార్‌లో నెలకొల్పిన గణేశుని వద్ద పూజలు నిర్వహించిన విశ్వకర్మ సంఘటిత సమితి సభ్యులు, తదితరులు



కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలతో బండపల్లి సతీష్



వినాయక మండపంలో పూజలు చేస్తున్న యువ వినాయక అసోసియేషన్ సభ్యులు



మైలార్‌గడ్డలో ఆట్ నంబర్ గల్లీలో ఏర్పాటుచేసిన భారీ వినాయకుడు



వారాసిగూడ పోచమ్మ ఆలయ వీధిలోని గణేశ్ మండపంలో దీపాలు వెలిగించిన మహిళలు



సీతాఫల్‌మండిలో అన్నదాన కార్యక్రమంలో భక్తులకు ఐస్‌క్రీమ్ పంపిణీ



మెట్టుగూడలో సామాజికవేత్త ర్యాల రాజేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో పూజల్లో పాల్గొన్న బీఆర్ఎస్ యువనేత తీగుళ్ల రామేశ్వర్ గౌడ్



మినిస్టర్ రోడ్డులోని కాచీబౌలీ వద్ద నెలకొల్పిన గణేశుడికి పూజలు నిర్వహించిన శ్రీనివాస్, భవిక్, ప్రకాష్, మనోజ్, చంకీ, మనోజ్ కకాడియా మిత్ర బృందం





నిమజ్జనానికి తరలివెళ్తున్న గణనాథులు



తార్నాకలోని గోకుల్‌నగర్‌లో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో పూజలు నిర్వహించిన జీహెచ్ఎంసీ మాజీ మేయర్ కార్తీకారెడ్డి

పార్టీని ధిక్కరిస్తే సస్పెండ్ చేయాల్సిందే

● ఎమ్మెల్యే మల్లారెడ్డి

బోయినపల్లి, సెప్టెంబర్ 3 (ఆంధ్రజ్యోతి) : మాజీ సీఎం కేసీఆర్‌కు కొడుకు, కూతురు ముఖ్యం కాదు ప్రజలే ముఖ్యమని, పార్టీని ధిక్కరిస్తే సస్పెండ్ చేయాల్సిందేనని మరో అవకాశం ఉండదని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని బోయినపల్లి చెక్‌పోస్ట్ వద్ద విఘ్నేశ్వర లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపంలో బుధవారం ఆయన పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్సీ కవితపై బీఆర్ఎస్ అధిష్టానం వేటు వేసిన అంశంపై స్పందించారు. ఈ క్రమంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీని ధిక్కరించిన కవితపై వేటు వేయడం సరైన నిర్ణయమేనని అన్నారు. బీఆర్ఎస్ పార్టీని ధిక్కరించే వారికి ఇదే గతి పడుతుందన్నారు. కాళేశ్వరం లాంటి గొప్ప ప్రాజెక్టులను నిర్మించి మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించిన ఘనత కెసీఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రభుత్వం కాళేశ్వరం కూలిపోయిందని తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



లారీ అసోసియేషన్ ఏర్పాటు చేసిన వినాయక మండపంలో పూజలు చేసిన మల్లారెడ్డి

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

అమీర్‌పేట, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): నగరంలో కాలుష్యాన్ని నివారించి, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలని అమీర్‌పేట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి పిలుపునిచ్చారు. బుధవారం డివిజన్‌లోని గురుమూర్తి నగర్ వినాయక ఆలయంలో మాజీ చైర్మన్ శ్రీనివాస్, మాజీ పాలక మండలి సభ్యుడు విఠలయ్యతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా శేషుకుమారి మాట్లాడుతూ విచ్చల విడిగా చెట్లను నరికి వేయడం వల్ల వాతావరణ సమతుల్యం దెబ్బతిని గతంలో ఎన్నోసార్లు తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొని భూగర్భజలాలు అడుగంటిన విషయాన్ని గుర్తు చేశారు.

గృహోపకరణ ఉత్పత్తుల గోదాంపై బీఐఎస్ దాడులు

● ధ్రువీకరణ లేని రూ.8లక్షల విలువైన ఉత్పత్తుల స్వాధీనం

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఐఎస్ఐ మార్కు లేని ఉత్పత్తులను నిల్వ చేశారన్న సమాచారంతో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) హైదరాబాద్ శాఖ అధికారులు సికింద్రాబాద్ సీటీసీ కాంప్లెక్స్‌లోని గోదాంపై బుధవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో భాగంగా దాదాపు రూ.8 లక్షల పైగా విలువైన 225 ఉత్పత్తులకు బీఐఎస్ ధ్రువీకరణ లేదని గుర్తించారు. ఐఎస్ఐ మార్క్ లేని, నకిలీ ఐఎస్ఐ ముద్ర ఉన్న ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు. వీటిలో మిక్సర్లు, ప్రెజర్ కుక్కర్లు, సీలింగ్ ఫ్యాన్లు, హీట్ ప్లేట్లు, ఇస్త్రీ పెట్టెలు తదితర వస్తువులను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ దాడుల్లో హైదరాబాద్ శాఖాధిపతి పీవీ శ్రీకాంత్ ఆదేశాలతో బీఐఎస్ హైదరాబాద్ శాఖ డైరెక్టర్ రాకేశ్ తన్నీరు, డిప్యూటీ డైరెక్టర్ కెవిన్, ఎస్పీవో అభిసాయి ఇట్ట, ఎస్ఎస్ఏ శివాజీ పాల్గొన్నారు.

భవనం పై నుంచి పడి పెయింటర్ మృతి

అమీర్‌పేట, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): భవనానికి రంగులు వేస్తుండగా ప్రమాదవశాత్తు తాడు తెగిపోవడంతో కిందపడిన పెయింటర్ మృతిచెందాడు. ఎస్ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బీజేఆర్ నగర్-2లో ఈ సంఘటన జరిగింది. ఎస్ఐ రాజురాథోడ్ తెలిపిన వివరాల ప్రకారం.. చింతల్‌కు చెందిన దుర్గారావు(33) పెయింటర్. రోజువారీ పనిలో భాగంగా మంగళవారం ఉదయం బీజేఆర్ నగర్‌లోని ఓ ఇంటికి రంగులు వేసేందుకు వెళ్లాడు. తాడు సహాయంతో నిచ్చెనపై కూర్చొని భవనం మూడో అంతస్తులో రంగు వేస్తున్నాడు. భవనంపైన ఉన్న వ్యక్తి తాడును కిందకు వదులుతున్న క్రమంలో ఒక్కసారిగా తెగిపోయింది. దీంతో కిందపడిన దుర్గారావును ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం ఉదయం 9-30 గంటలకు మృతిచెందాడు. మృతుడి భార్య సునీత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు.

బాలకార్మిక రహిత మండలంగా తీర్చిదిద్దాలి

● డిప్యూటీ ఐఓఎస్ అధికారి మధన్‌మోహన్ రెడ్డి

అడ్డగుట్ట, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : మారేడుపల్లి మండల కేంద్రంలో బాల కార్మిక రహిత మండలంగా తీర్చిదిద్దుదామని విద్యాశాఖ డిప్యూటీ ఐఓఎస్ అధికారి మదన్‌మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం అడ్డగుట్ట ఆజాద్ చంద్రశేఖర్‌నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో జరిగిన బాలల హక్కుల పరిరక్షణ వేదిక మండల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ వేదిక సభ్యులు చేస్తున్న కృషిని అభినందించారు. మండలంలో బడికి దూరంగా ఉన్న పిల్లలను బడికి పంపించి మండలాన్ని బాల కార్మిక రహిత మండలంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కార్యదర్శి సిహెచ్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పిల్లల హక్కుల కోసం పనిచేస్తున్న సంఘాలు మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేసి వారి హక్కులను కాపాడాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కో కన్వీనర్ రమాదేవి, మండల కన్వీనర్ ప్రవీణ్ కుమార్, సీపీఐ సికింద్రాబాద్ జోన్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్, రామలీల, నర్సింగ్‌రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు హరి, సాయిబాబా, బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జోగు ఈశ్వర్, రాజు, నగేష్, మహేష్, ఆజాద్‌చంద్రశేఖర్‌నగర్ బస్తీ ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపల్ రాజిరెడ్డి, ఎంవీ ఫౌండేషన్ ప్రతినిధులు సువర్ణ, లావణ్య, సుమలత, లత, సౌజన్యలు పాల్గొన్నారు.



మండల సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ ఐఓఎస్ అధికారి మదన్‌మోహన్‌రెడ్డి